క్లుప్తంగా

నేడు మున్సిపల్ సాధారణ సమావేశం

నల్లగొండ టూటౌన్ : పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సాధారణ సమావేశాన్ని శుక్రవారం ఉదయం 10.30గంటలకు నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్అహ్మద్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశాన్ని మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు, పాలకవర్గ సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరు కావాలని కోరారు.

దరఖాస్తుల ఆహ్వానం

నాంపల్లి : 2024–25సంవత్సరానికి ఓపెన్ ఇంటర్‌లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ గంధం మోహన్‌రావు గురువారం ఒక ప్రకటనలతో తెలిపారు. ఆసక్తి, అర్హత కల్గిన అభ్యాసకులు డిసెంబర్ 2నుంచి 11వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. వివరాలకు అసిస్టెంట్ శ్రీనివాస్ 9160389007కు సంప్రదించాలన్నారు.

డిసెంబర్ 17న గాయత్రీ యజ్ఞం



కరపత్రాలు విడుదల చేస్తున్న నాయకులు

నార్కట్‌పల్లి : మండల కేంద్రంలోని శ్రీప్రసన్నాంజనేయ స్వామి ఆలయ 16వ వార్షికోత్సవం సందర్భంగా డిసెంబర్ 17న హనుమాన్ గాయత్రీ యజ్ఞం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని శ్రీవారిజాల వేణుగోపాలస్వామి ఆలయంలో యజ్ఞానికి సంబంధించిన కరపత్రాలను మాజీ జెడ్పీటీసీ దూదిమెట్ల సత్తయ్య, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, మాజీ ఎంపీటీసీ ఐతరాజు యాదయ్య, కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, జేరిపోతుల భారత్ విడుదల చేశారు. కార్యక్రమంలో శ్రీను, వెంకన్న, నర్సింహ, యాదగిరి, నాగరాజు ఉన్నారు.

మంత్రి వెంకట్‌రెడ్డిని కలిసిన జూనియర్ లెక్చరర్లు

నల్లగొండ టౌన్ : ఈనెల 25న ప్రకటించిన జూనియర్ లెక్చరర్ ఫలితాలలో ఉద్యోగాలు సాధించిన అభ్యర్థులు గురువారం స్థానికంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని కలిశారు. డిసెంబర్ 4న గ్రూప్–4 అభ్యర్థులతో పాటు తమకు కూడా పోస్టింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని మంత్రికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డితో మాట్లాడి న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. వినతి అందజేసిన వారిలో జూనియర్ లెక్చరర్లు కాలం చంద్రశేఖర్‌రెడ్డి, శ్రవణ్‌కుమార్‌రెడ్డి, జగన్‌నాయక్ ఉన్నారు.

చేతివృత్తిదారులకు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

మర్రిగూడ : రాష్ట్ర ప్రభుత్వం చేతివృత్తిదారులను ఆదుకునేందుకుగాను బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలని తెలంగాణ చేతివృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బండ శ్రీశైలం అన్నారు. గురువారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, నాయకులు కర్నాటి వెంకటేశం, వరికుప్పల ముత్యాలు, రామలింగాచారి, చెరుపల్లి రాధాకృష్ణ, సల్వోజు రామలింగాచారి, పొడిచెర్ల అంజయ్య, కృష్ణమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అయ్యప్పస్వామి మహా పడిపూజ



అభిషేకం చేస్తున్న మాలధారులు

కేతేపల్లి : మండల కేంద్రంలో గురువారం అయ్యప్పస్వామి పడిపూజను మాలధారులు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వాముల ఆధ్వర్యంలో 18మెట్లను ఏర్పాటు చేసి అష్టాదశ కలశపూజ, గణపతి, శివపూజ, లక్ష్మీపూజ, శయనహారతి తీర్థప్రసాద వితరణ తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమంలో శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి పాల్గొని స్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో మాలధారులు ఎల్లయ్య, ఎ.యాదగిరి, ఎ.రవి, ఎ.మల్లయ్య, బండమీది రవి, డి.సంపత్, చిరంజీవి, అచ్చయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

అమరవీరుల ఆశయ సాధనకు కృషిచేయాలి

మర్రిగూడ : తెలంగాణ రాష్ట్రం కోసం అసువులుబాసిన అమరవీరుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని తెలంగాణ అమరవీరుల ఆశయ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోరె సాయిరాం అన్నారు. గురువారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో పలు జమ్మి మొక్కలను నాటి ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా సంఘం అధ్యక్షుడు కొలుకులపల్లి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ అలివేలునరసింహ, హెచ్ఎం కళా శ్రీనివాస్, మాస బాలరాజు, శ్రీరమణ, వేదవతి, రేణుక, నీలిమా, సుమన, కృష్ణవేణి, జకీరాబేగం, హైమావతి, మాలతి, సుధారాణి తదితరులు పాల్గొన్నారు.

మహనీయుల ఆశయ సాధనకు కృషిచేయాలి

● మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నల్లగొండ టూటౌన్ : పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు



నకిరేకల్ : పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే లింగయ్య

నల్లగొండ టౌన్ : మహనీయుల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నిర్వహించిన మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిలో ఆయన పాల్గొని గడియారం సెంటర్‌లో గల జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మంత్రి మాట్లాడారు. బీసీల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, వైస్‌చైర్మన్ అబ్బగోని రమేష్, పట్టణ అధ్యక్షుడు గుమ్మల మోహన్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జెడ్పీటీసీలు వంగూరి లక్ష్మయ్య, నర్సింగ్ శ్రీనివాస్‌గౌడ్, పలువురు కౌన్సిలర్లు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే 134వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు గడియారం సెంటర్‌లోని పూలే విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు చక్రహరి రామరాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షుడు కంది సూర్యనారాయణ, కార్యనిర్వాహక అధ్యక్షుడు కాసోజు విశ్వనాథం, కోశాధికారి నల్ల సోమమల్లయ్య, ఉపాధ్యక్షులు కేశబోయిన శంకర్, ఉద్యోగ సంఘాల కోశాధికారి వాడపల్లి సాయిబాబా, కార్యదర్శి జిల్లా ఆదినారాయణ, చిక్కుల్ల రాములు, చొల్లేటి రమేష్, భజరంగ్, ప్రభాకర్, కేశవులు, మధు ఉన్నారు.

బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో..

పట్టణంలో పూలే వర్ధంతిని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వేణుయాదవ్, ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షుడు వంగూరి నారాయణయాదవ్, బెస్త సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుండు వెంకటేశ్వర్లు, రమణ, జెర్రిపోతుల రమేష్, బక్కతట్ల వెంకన్న, నామప్రసాద్, ఏడుకొండలు, యాదగిరి,వెంకన్న ఉన్నారు.

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో..

బీసీ యువజన సంఘం ఆధ్వర్యంలో పూలే వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్, ఎలిజాల వెంకటేశ్వర్లు, వనం వెంకటేశ్వర్లు, విశ్వనాథుల శివకుమార్, శ్రీనివాస్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పించిన బీఆర్ఎస్ నాయకులు

నల్లగొండ టూటౌన్ : మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతి సందర్భంగా పట్టణంలోని గడియారం సెంటర్‌లో గురువారం పూలే విగ్రహానికి మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, అభిమన్యు శ్రీనివాస్, బోనగిరి దేవేందర్, జమాల్‌ఖాద్రి, తుమ్మల లింగస్వామి, దేప వెంకటరెడ్డి, మెరుగు గోపి, బడుపుల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : దళిత, బహుజన మహిళా వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే కార్యచరణ మహోన్నతమైనది మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. గురువారం పట్టణంలో బీఆర్ఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్‌గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుర్రం గణేష్, కౌన్సిలర్ పల్లె విజయ్, నాయకులు పెండెం సదానందం, సోమ యాదగిరి, గోర్ల వీరయ్య, సామ శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్నగౌడ్, లింగారెడ్డి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

పట్టణంలో కేవీపీఎస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు వంటెపాక కృష్ణ, నాయకులు కందాల ప్రమీల, వంటెపాక వెంకటేశ్వర్లు, సాకుంట్ల నర్సింహ, ఇందిర, గింజల లక్ష్మి, వంటెపాక జమదగ్ని తదితరులు పాల్గొన్నారు.

తాటికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో..

మండలంలోని తాటికల్ జెడ్పీ ఉన్నత పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్‌చార్జ్ ప్రజ్ఞాపురం వెంకన్న, ఉపాధ్యాయులు పండుగ తిరుమలయ్య, మార్త రాములు, సాగర్ల సత్తయ్య, నర్రా వెంకట్‌రెడ్డి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

బహుజన మహాసభ ఆధ్వర్యంలో..

పట్టణంలో బహుజన మహాసభ ఆధ్వర్యంలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బహుజన మహాసభ నాయకులు గజ్జి రవి, సునీల్, బొల్లికొండ లింగయ్య, అక్కెనపల్లి వీరస్వామి, తిరుగుడు రవి, రామన్న, ప్రసాద్, కృష్ణ పాల్గొన్నారు.

చిట్యాల : మండల కేంద్రంతో పాటు మండలంలోని శివనేనిగూడెంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు చీమల శ్రీనివాస్ పాల్గొన్నారు. పెద్దకాపర్తి గ్రామంలో ఏమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జిల్లా వెంకటేష్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చేకూరి గణేష్, ఎంఎస్ఎఫ్ జాతీయ మాజీ అధ్యక్షుడు రుద్రవరం లింగస్వామి, వెలిమినేడులో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్, చిట్యాల జెడ్పీహెచ్ఎస్‌లో హెచ్ఎం మాధవి పూలే చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాలలో వివిధ పార్టీల నాయకులు జడల చినమల్లయ్య, ఎద్దుల పురి కృష్ణ, బెల్లి సత్తయ్య, ఎడ్ల మహాలింగం, ఇబ్రహీం, గ్యార మారయ్య, అర్రూరీ శ్రీనివాస్, గోలి మహేష్, బైకాని నాగరాజు పాల్గొన్నారు.

కేతేపల్లి : మండలంలోని భీమారం జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.భిక్షమయ్య, ఉపాధ్యాయులు జి.లింగయ్య, బత్తుల జానకిరెడ్డి, జి.రమేస్, కన్నె శివయ్య, ఎల్.శ్రీధర్, డి.నాగయ్య, రాపోలు పరమేష్, జూనియర్ అసిస్టెంట్ సుమన్ పాల్గొన్నారు.

మర్రిగూడ : మండలంలోని దామెరభీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉదావత్ లచ్చిరాం పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మంజులత, కొండ శ్రీనివాస్, విద్యార్థులు పాల్గొన్నారు.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో..

మండల కేంద్రంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున, బండా శ్రీశైలం, నాంపల్లి చంద్రమౌళి, యాదయ్య, రామలింగాచారి, రాధాకృష్ణ, ముత్యాలు, అంజయ్య, లింగస్వామి పాల్గొన్నారు.

శాలిగౌరారం : మండల కేంద్రంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిరావు పూలే వర్ధంతిని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో డీసీసీ నాయకుడు అన్నెబోయిన సుధాకర్, నాయకులు దండ అశోక్‌రెడ్డి, అల్లి సైదులు, నోముల జనార్దన్, సామ చంద్రారెడ్డి, దండంపల్లి రామనర్సయ్య, పెరుమాండ్ల నరేశ్, బోడ విజయ్, నోముల రవి, నిమ్మల క్రిష్ణ, గరిగంటి శంకర్, వెంకన్న, అంజయ్య, రమేశ్ పాల్గొన్నారు.



నల్లగొండ టౌన్: పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సంఘం నాయకులు



చిట్యాలలో పూలే విగ్రహానికి నివాళులర్పిస్తున్న నాయకులు



మర్రిగూడ : పూలే చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాగార్జున



కేతేపల్లి : భీమారం జెడ్పీ పాఠశాలలో పూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె



ఏఓకు వినతిపత్రం ఇస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు

నల్లగొండ టౌన్ : సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే సమ్మెకు వెళ్తామని జిల్లా విద్యాశాఖలో పనిచేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులు గురువారం కలెక్టరేట్ ఏఓ మోతిలాల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగులను క్రమబద్ధీకరణ చేసి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ వినతిలో కోరినట్లు తెలిపారు. అదే విధంగా డీఈఓ కార్యాలయంలో ఏడీ రామాచారికి వినతి, సమ్మె నోటీసు అందజేశారు. వినతి అందజేసిన వారిలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు క్రాంతి, రాష్ట్ర కార్యదర్శి కంచర్ల మహేందర్, చందపాక నాగరాజు, యాట వెంకట్, రాజు, మోయిజ్, అరుణ, రజిత, సహదేవ్, రవి ఉన్నారు.

గ్రంథాలయానికి పుస్తకాల బహూకరణ



పుస్తకాలు అందజేస్తున్న ఉమారెడ్డి

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని జిల్లా గ్రంథాలయానికి మేక ఉమారెడ్డి గురువారం పోటీ పరీక్షలకు సంబంధించిన పుస్తకాలను బహూకరించారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి.బాలమ్మ, సిబ్బంది నరసింహారెడ్డి, కట్టా నాగయ్య, రాజేష్, శ్రీనివాస్, నీలకంఠం అశోక్, రాజిరెడ్డి, ఉదయ్, లింగానాయక్ తదితరులు ఉన్నారు.

సభ్యత్వ నమోదులో టాప్- 10

నకిరేకల్ : ఆల్ ఇండియా మహిళా కాంగ్రెస్ డిజిటల్ సభ్యత్వ నమోదులో తెలంగాణ రాష్ట్ర టాప్–10లో నిలిచిందని కాంగ్రెస్ మహిళా విభాగం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గాజుల సుకన్యశ్రీనివాస్ తెలిపారు. గురువారం పట్టణంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీ కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే వీరేశం సహకారంతో ఉమ్మడి జిల్లాలో కూడా అత్యధికంగా సభ్యత్వ నమోదు చేశామన్నారు.

భక్తిశ్రద్ధలతో శ్రీఆంజనేయస్వామికి అభిషేకాలు



అభిషేకం చేస్తున్న జయరామ్ గురుస్వామి

రామగిరి(నల్లగొండ) : పట్టణంలోని తులసినగర్‌లోని శ్రీభక్తాంజనేయ స్వామి ఆలయంలో మద్దిమడుగు పీఠాధిపతి జయరాం గురుస్వామి ఆధ్వర్యంలో గురువారం గణపతి పూజ, లక్ష్మీదేవి పూజ, శ్రీఆంజనేయస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం మహా గాయత్రీ యజ్ఞం నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాం గురుస్వామి మాట్లాడారు. 34ఏళ్ల క్రితం ఈ ఆలయంలో పదిమందితో హనుమాన్ దీక్షాధారణ ప్రారంభించామని, నాటి నుంచి నేటి వరకు సుమారు రెండు లక్షల మంది దీక్షలు చేపట్టారని తెలిపారు. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ కుశలయ్య, అర్చకులు శివయ్య, హరీష్‌శర్మ, హనుమాన్ గురుస్వాములు కత్తుల జగన్‌కుమార్, పూజిత శ్రీనివాస్, సామ ప్రభాకర్‌రెడ్డి, రమావత్ రవి, జగన్, లింగయ్య, రవి, యాదగిరి, వినోద్, వెంకట్, యాదగిరి, సిబ్బంది తదితరులు ఉన్నారు.

విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించాలి



సమావేశంలో మాట్లాడుతున్న నవీన్‌రావు

నల్లగొండ రూరల్ : ఫార్మసీ విద్యార్థులు పరిశోధనల వైపు దృష్టి సారించాలని డాక్టర్ నవీన్‌రావు అన్నారు. గురువారం పట్టణ పరిధిలోని నలంద ఫార్మసీ కళాశాలలో ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫార్మసిస్టు ఫర్ నేషన్ రీబిల్డింగ్ అనే అంశంపై ఆయన మాట్లాడారు. ప్రపంచానికి విజ్ఞానం, వైద్య శాస్త్రాన్ని దేశం అందించిందన్నారు. చరక, సంహిత వంటి వైద్య గ్రంథాన్ని రచించిన చెరుకుడు పుట్టింది మన దేశంలోనే అన్నారు. విదేశీయులు దాడులు, దొంగతనాలు చేసినప్పటికి భారతీయ మేధాసంపత్తి ముందు అవేవి పని చేయలేదన్నారు. సమావేశంలో నల్లగొండ విభాగ్ కన్వీనర్ మణికంఠ, విజన్ కన్వీనర్ శివ, కమిటీ సభ్యులు చౌహాన్, సాయి, వేణు, ఉదయభాను, లోహిత్, శిరీష, కావేరి, సరస్వతి, ప్రదీప్, అజయ్, ఉపేందర్, నారప్పరెడ్డి, అశ్విక, మన్విత, యశస్విని పాల్గొన్నారు.

రైతులు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



వరినారు పెంపకంలో రైతులకు సూచనలు చేస్తున్న ఏఓ పురుషోత్తం

కేతేపల్లి : వరినారు సాగులో రైతులు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టి తెగుళ్ల బారి నుంచి కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి బి.పురుషోత్తం సూచించారు. గురువారం మండలంలోని చీకటిగూడెం గ్రామంలో వరినారు మడులను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. అధికారుల సూచనల మేరకు నారుమడిలో సరైన జాగ్రత్తలు పాటిస్తే నాణ్యమైన నారు సిద్ధమవుతుందన్నారు. చలి ప్రభావంతో నారు సక్రమంగా ఎదగకపోవడంతో పాటు ఎరుపు రంగులోకి మారుతుందన్నారు. జింక్‌లోపం నివారణకు 2గ్రాముల జింక్ సల్ఫేట్‌ను ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలని సూచించారు. కాండం తొలుచు పురుగు బారి నుంచి కాపాడుకునేందుకు నారు తీయడానికి ఎకరాకు సరిపడే నారుమడికి ఒక కిలో చొప్పున 3జీ కార్బోఫ్యూరాన్ గుళికలు వేయాలని సూచించారు. ఆయన రైతులు మున్న ముత్తయ్య, సైదులు తదితరులు ఉన్నారు.

సీపీఎం సభను విజయవంతం చేయాలి



చిట్యాల : పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల : మిర్యాలగూడలో డిసెంబర్ 2న నిర్వహించనున్న సీపీఎం బహిరంగసభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, మల్లం మహేష్ కోరారు. గురువారం మండలంలోని వెలిమినేడు గ్రామంలో సభకు సంబంధించిన పోస్టర్లను వారు విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు అర్రూరీ శ్రీను, పంది నరేష్, నాతి వెంకట్రామయ్య, అర్రూరీ శంభయ్య, సుర్కంటి బుచ్చిరెడ్డి, పోలగోని సత్తయ్య, రాంరెడ్డి, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలతో ప్రచారం

నాంపల్లి : మిర్యాలగూడెంలో డిసెంబర్ 2,3,4తేదీల్లో నిర్వహించే సీపీఎం జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మహాసభలకు సంబంధించిన కరపత్రాలను పంపిణీ చేసి ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో నాయకులు సైదులు, వెంకటేష్, సరిత, సత్తయ్య, రాములు, తదితరులున్నారు.


క్రిస్టియన్ హక్కుల సాధనకు కృషి



సమావేశంలో మాట్లాడుతున్న ఎలీషారావు

రామగిరి(నల్లగొండ) : క్రిస్టియన్ హక్కుల సాధనకు కృషి చేస్తానని తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షుడు ఎలీషారావు అన్నారు. గురువారం పట్టణంలోని బాప్టిస్ట్ చర్చిలో తెలంగాణ క్రిస్టియన్ రైట్స్ ఆర్గనైజేషన్ జిల్లా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో సంఘం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షుడిగా ఎలీషారావు, ఉపాధ్యక్షులుగా బొజ్జరాజు రవికుమార్, కొత్తపల్లి ప్రభాకర్, కోశాధికారి యేసు రాజు, కమిటీ సభ్యులు మోజెస్‌పాల్ వి.మార్క్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు ఎలీషారావు మాట్లాడారు. మైనార్టీ క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం అందరిని సమన్వయం చేసుకుంటూ ముందుకెళ్తామన్నారు. క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు, వారి హక్కుల సాధన కోసం పనిచేస్తామన్నారు. తనను ఎన్నికకు సహకరించిన రాష్ట్ర కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి



గురుకుల పాఠశాలలో వంట సరుకులను పరిశీలిస్తున్న ఎంఈఓ అంజయ్య

కట్టంగూర్ : విద్యార్థులకు విద్యతో పాటు పౌష్టికాహారం అందించాలని ఎంఈఓ అంబటి అంజయ్య అన్నారు. గురువారం మండలంలోని చిన్నపురి గ్రామంలో గల మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలను ఆయన సందర్శించి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వంటగదిని, వంట సామగ్రిని, పరిసరాలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తాజాగా ఉన్న కూరగాయలు, వంట పాత్రలు శుభ్రపరుచుకొని వాడాలని సూచించారు. విద్యార్థులు పదో తరగతిలో వందశాతం ఫలితాలు సాధించే విధంగా ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. ఆయన వెంట పాఠశాల ప్రిన్సిపాల్ పనసం మాధవి, ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

నాంపల్లి : ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతతో వడ్డించాలని బీజేవైఎం మండల అధ్యక్షుడు నాంపల్లి సతీష్ గురువారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పాఠశాలలో రోజురోజుకు విద్యార్థుల ఫుడ్ పాయిజన్ కేసులు పెరిగిపోతున్నాయని, సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు. నారాయణపేట జిల్లాలోని మాగనూర్ ఘటనపై సీఎం పూర్తి విచారణ చేసి చర్యలు తీసుకోవాలని అన్నారు.

అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇస్తాం



నల్లగొండ టూటౌన్ : మంత్రి కోమటిరెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సభ్యులు

నల్లగొండ టూటౌన్ : జర్నలిస్టులకు ఇంటి స్థలాలపై రాష్ట్ర స్థాయిలో ఒక పాలసీ తయారు చేస్తున్నారని, దానికి అనుగుణంగా జిల్లా కేంద్రంలో పనిచేస్తున్న అర్హులైన జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో ప్రెస్‌క్లబ్ కార్యవర్గం సభ్యులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు ఇంటి స్థలం ఇచ్చేందుకు తన సంపూర్ణ సహకారం ఉంటుందన్నారు. జర్నలిస్టులకు సంబంధించిన ఇంటి స్థలాలపై కలెక్టర్‌కు పలు సూచనలు చేశారు. అనంతరం మంత్రిని ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో సన్మానించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యెరెడ్ల చంద్రశేఖర్‌రెడ్డి, వంగాల శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారి గుండాల యాదగిరి, గౌరవాధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, ప్రెస్‌క్లబ్ కార్యవర్గ బాధ్యులు జూలకంటి అశోక్‌రెడ్డి, కంది భజరంగ్‌ప్రసాద్, అశ్వాక్ అహ్మద్, మీసాల శ్రీనివాస్, ఉయ్యాల లింగయ్యగౌడ్, నేత ఉపేందర్, రవీందర్‌రెడ్డి, మాదురి యాదగిరి, రామకృష్ణ, సోమ చంద్రశేఖర్, సత్యం, దశరథ, రాంప్రసాద్, యాదగిరి, శ్రీనివాస్, భవానీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించాలని వినతి

కనగల్ : మండల కేంద్రంలోని ఎస్ఎల్‌బీసీ కోటర్స్‌లో ప్రెస్‌క్లబ్‌కు స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు విడుదల చేయాలని కోరుతూ గురువారం టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు గార్లపాటి కృష్ణారెడ్డి, కనగల్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు సుంకిరెడ్డి జగాల్‌రెడ్డి మంత్రి వెంకట్‌రెడ్డిని నల్లగొండ క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. వారిలో టీయూడబ్ల్యూజే నాయకులు శ్రీనివాసరెడ్డి, యాదయ్య, లింగయ్య, యాదగిరి, వెంకటేశం, భాస్కర్, తదితరులు ఉన్నారు.

కార్మికులకు ఆదివారం సెలవు అమలు చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న సలీం

నల్లగొండ టౌన్ : మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులకు డిసెంబర్ 1నుంచి ప్రతి ఆదివారం సెలవు అమలు చేయాలని తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ పట్టణ అధ్యక్షుడు ఎండీ.సలీం డిమాండ్ చేశారు. గురువారం పట్టణంలోని సుందరయ్య భవన్‌లో నిర్వహించిన తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. డిసెంబర్ 1న ఆదివారంతో మొదలై ప్రతి ఆదివారం సెలవు దినంగా మున్సిపల్ కార్మికులు ఎవరు విధుల్లోకి రారని, అందుకు మున్సిపల్ అధికారులు అనుమతి ఇవ్వాలని కోరారు. అత్యవసర పరిస్థితిలో ఏదైనా ఒక వార్డులో పనిఉంటే ఆదివారం వచ్చిన కార్మికులు మరుసటి రోజు సోమవారం సెలవు దినంగా పాటిస్తారని అన్నారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, కోట్ల అశోక్‌రెడ్డి, పెరిక కృష్ణ, కార్మికులు పేర్ల సంజీవ, పాలడుగు వెంకటేశం, దాసరి లక్ష్మమ్మ, జీడిమెట్ల నరసింహ, కరుణ, లింగయ్య, రాములు, శ్రీదేవి యాదయ్య పాల్గొన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ల ఆవిష్కరణ



శాలిగౌరారంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు



మునుగోడు : పోస్టర్ ఆవిష్కరిస్తున్న నాయకులు

శాలిగౌరారం : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు తీగల విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో సభకు సంబంధించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో ఉబ్బని వెంకన్న, పెరుమాండ్ల నరేశ్, సైదులు, పిట్టల సతీష్, కడారి శ్రీను, సతీష్ పాల్గొన్నారు.

మునుగోడు : ఎస్సీ వర్గీకరణను వ్యతిరేకిస్తూ డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో నిర్వహించే మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని ఆ సంఘం నాయకులు చలిచీమల యాదగిరి, పెరమాండ్ల ప్రమోద్‌కుమార్ కోరారు. గురువారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సభకు సంబంధించిన పోస్టర్‌ను వారు ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు ముచ్చపోతుల నర్సింహ, ఈద రాములు, పిట్టల శ్రవణ్‌కుమార్, రెడ్డిమల్ల వెంకట్, దాసరి సాయికుమార్, గాలి జీవన్, గోలి మహేందర్, నీరుడు రవివర్మ, బొల్లు స్వామి పాల్గొన్నారు.